కార్మిక మహాసభను జయప్రదం చేయండి: ఏఐటియూసి

విశాలాంధ్ర -వెంకటగిరి: 2023 జనవరి 27న విశాఖలో జరిగే కార్మిక మహా గర్జనను జయప్రదం చేయండి గర్జనకు మద్దతుగ. జనవరి 23 24 తేదీలలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసుల వద్ద దీక్షలు 25వ తేదీన కలెక్టర్ ఆఫీసుల వద్ద నిరసనలు, బిజెపి ప్రైవేట్ ఈ కరణ అడ్డుకుందాం విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందాం అంటూ గోడ పత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ తిరుపతి జిల్లా సెక్రెటరీ మురళి ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు పెంచలయ్య ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ సిపిఐ నాయకులు,బాలకృష్ణయ్య, చంగయ్య,, శివ. మున్సిపల్ నాయకులు కే జాన్. నరేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయం వీడియోను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వారిపై కఠినచర్యలు

- టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి : శ్రీవారి ఆలయాన్ని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించినట్టుగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపి రాబోవు రెండు, మూడు రోజులలోపు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయం బయట టీటీడీ చైర్మన్ మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, శ్రీవారి ఆలయం పైన ఎలాంటి విమానాలు, డ్రోన్లు తిరిగేందుకు అవకాశం లేదని, ఆగమ శాస్త్రాల ప్రకారం నిషేధించబడిందని తెలిపారు. ఇంతకుముందు కానీ, ఇటీవల కాలంలో కానీ ఇలాంటి సంఘటనలు జరగలేదన్నారు.తిరుమలలో కట్టుదిట్టమైన భద్రత మధ్య వున్న శ్రీవారి ఆలయాన్ని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించడం సాధ్యం కాదన్నారు. హైదరాబాద్ కు చెందిన ఒక సంస్థ సోషల్ మీడియాలో ఈ వీడియోను ప్రసారం చేస్తోందని టిటిడి విజిలెన్స్ మరియు భద్రతాధికారులు గుర్తించినట్లు చెప్పారు. ఇప్పటికే ఆ సంస్థకు చెందిన వ్యక్తులను పోలీసులు కస్టడీలోనికి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో డ్రోన్ ద్వారా చిత్రించారా లేక పాత ఫోటోలను మార్ఫింగ్ చేసి 3డి విధానంలోకి మార్చారా అనేది ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక ఆధారంగా తెలుస్తుందన్నారు.సదరు వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపి, సమగ్ర విచారణ తరువాత స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకు కారకులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. రెండు, మూడు రోజుల్లో ఈ వీడియో పై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తామని చైర్మన్ వివరించారు.

ఎట్టకేలకు గూడూరు ఫ్లైఓవర్ కు మోక్షం

వారం రోజుల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభిస్తాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులో ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఎట్టకేలకు మోక్షం లభించింది. వారం రోజుల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభిస్తారని గూడూరు డాక్టర్ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గూడూరు ఫ్లైఓవర్ పనులు ఎప్పుడో ప్రారంభించవలసి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో పనుకు ప్రారంభం కాలేదన్నారు. దీంతో కాంట్రాక్టర్లను పిలిపించి మాట్లాడితే వారు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. దీంతో కాంట్రాక్టర్ల సమస్యలను చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.గత మూడు రోజులుగా చీఫ్ ఇంజనీర్ మాధవి సుకన్య, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ భాస్కర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ లు కాంట్రాక్టర్లను పిలిపించి వారి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి వారి సమస్యలను పరిష్కరించడంతోపాటు కాంట్రాక్టర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. కాంట్రాక్టర్ల సమస్యలను కూడా పరిష్కరించవలసిన బాధ్యత తనపై ఉండటంతో వారి సమస్యలను పరిష్కరించడంతో కాంట్రాక్టర్లు సంతృప్తి చెంది ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టందుకు ముందుకు రావడం హర్షణీయమన్నారు. వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తున్నట్లు కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి, చీఫ్ ఇంజనీర్ లిఖితపూర్వకంగా లేఖ ఇచ్చారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం కూడా స్పందించి కాంట్రాక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. వెంటనే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు వారంలోపు ప్రారంభించి ప్రజలకు కల సాకారం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఐక్యతతోనే హక్కుల సాధన

జైభారత్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

విశాలాంధ్ర - గూడూరు : ఐక్య పోరాటాలతోనే హక్కులను సాధించుకోగలమని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్ అన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జై భారత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, మైనారిటీ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. పాలకులు ప్రజలను మతాల పేరుతో విడదీస్తూ వివాదాలకు ఆజ్యం పోస్తున్నారని తెలిపారు. వామపక్షాలు మతాలకు అతీతంగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుంటాయని స్పష్టం చేశారు. జై భారత్ జాతీయ కార్యదర్శి లోకనాథం మాట్లాడుతూ 2003 నుండి దేశంలో మత సామరస్యం కోసం తమ సంస్థ కృషి చేస్తోందన్నారు. దేశంలో బీజేపీ మతాన్ని ఓటు బ్యాంకుగా మలుచుకుని అధికారంలోకి వచ్చిందన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను బీజేపీ అమలు చేస్తూ అరాచక పాలనకొనసాగిస్తోందన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా పనిచేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని మతసామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్ మొహిద్దీన్, బీఎస్పీ నాయకులు నాశిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ జైభారత్ మంచి ఆశయంతో ముందుకొచ్చిందన్నారు. మైనారిటీ నాయకులు ఎండి. అన్వర్ బాష మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలలో ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి షేక్. జమాలుల్లా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిమళ వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి, షేక్. కాలేషా, షేక్. షబ్బీర్, యస్థాని, బీఎస్ఎన్ఎల్ యస్థాని భాయ్, షేక్. హాషిం, షేక్. హాషింబాను, బాబు, అర్షద్, బీసీ సంక్షేమ సంఘం గూడూరు డివిజన్ కార్యదర్శి ప్రసాద్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు ఎల్వీ. సుబ్బయ్య, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

బొమ్మాయిపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబు

విశాలాంధ్ర - తిరుపతి: బంగారుపాళ్యం మండలంలోని బొమ్మాయిపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త తన స్నేహితుడు బొమ్మాయి పల్లె ఈశ్వర్ నాయుడు గ్రామ అభివృద్ధికి సహకారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.బంగారు పాళ్యం మండలం బొమ్మాయి పల్లె లో శనివారం ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. బొమ్మా యిపల్లె స్మశానం కు సిమెంటు రోడ్డు నిర్మించేందుకుగాను పారిశ్రామికవేత్త బొమ్మయపల్లె ఈశ్వర్ నాయుడు ముందుకు వచ్చారన్నారు. సిమెంట్ రోడ్డుపనులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు భూమి పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు.తన మిత్రుడు ఈశ్వర్ నాయుడు సొంత ఊరు బొమ్మాయి పల్లె అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. తన వంతు 10 లక్షల రూపాయలు కూడా అందిస్తున్నాని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈశ్వర్ నాయుడు సేవలను ఆయన అభినందించారూ.ఈరోజు ప్రతి ఇంటి వద్దకు సగర్వంగా వెళ్లగలుగుతున్నామంటే అది మా ముఖ్యమంత్రి తీసుకువచ్చిన పథకాలేనని తెలిపారు.ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుం టున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నారని తెలిపారు .ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అందించని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని మళ్ళీ మళ్ళీ జగన్మోహన్ రెడ్డి నే ముఖ్యమంత్రి గా ఉండాలని ప్రజలు కోరుకుం టున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైఎస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, నాయకులు చాను, దొరస్వామి, హేమచంద్ర, ప్రభునాయుడు, ప్రవీణ్ రెడ్డి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. ప్రసాద్ రావు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం చెన్నూరు రైతు భరోసా కేంద్రం పరిధిలో తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. ప్రసాద్ రావు శనివారం ఈ - పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ అవకతవకలు లేకుండా మన వ్యవసాయ శాఖ పకడ్బందిగా ఈ - పంట నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలన్నారు. దీనివలన రైతుకు పంటల బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, వైఎస్ఆర్ రైతు భరోసా తదితర ప్రయోజనాలు చేకురుతాయన్నారు. రైతులు తప్పక పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు కు అర్ బికె సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, గూడూరు బి. గోపి నాయక్, టెక్నికల్ ఏఓ చెంచు రెడ్డి, వి ఏఏలు కె. శ్రీవిద్య, ఎస్. నాగమణి, కె. శివ, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అంకాల పరమేశ్వరి పూజ

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని అగర మంగళం లో వెలసిన శ్రీ అంకాల పరమేశ్వరి దేవస్థానము నందు చల్లోంగి అమావాస్యను పురస్కరించుకొని అమ్మవారికి వైభవంగా పూజలు నిర్వహించారు విద్యుత్ దీపాలతో అలంకరించి దీప ధూప నైవేద్యాలు అభిషేకాలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా

ముక్కంటి బ్రహ్మోత్సవాలు

మహాశివరాత్రికి రూ.4కోట్లతో సదుపాయాలు

భక్తుల సౌకర్యార్థం మహాలఘు దర్శనం : ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వచ్చే నెల 13 నుంచి 26వ తేదీ వరకు జరుప తలపెట్టిన మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిపాలన భవనంలో శనివారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన 'మండలి' సమావేశం జరిగింది. ఈ 'మండలి' సమావేశానికి బియ్యపు మధుసూదనరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ఎలా విజయవంతం చేయాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా అజెండాలో 30 అంశాలు పెట్టి ఆమోదించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో బియ్యపు మధుసూదనరెడ్డి మాట్లాడారు. ఈ ఏడాది మహాశివరాత్రి ఉత్సవాల కోసం రూ.4కోట్లు బడ్జెట్ కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 46 పనులు చేపట్టామన్నారు. ఈ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. గిరి ప్రదక్షిణ కోసం కైలాసగిరుల చుట్టూ సిమెంటు రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ రోడ్డు ఇప్పటి వరకు 15కి.మీ. దూరం పూర్తి చేశామని... మిగిలిన రోడ్డు పనులు కొన్ని సాంకేతిక కారణాలతో ఆగాయన్నారు. ఈ సమస్య పరిష్కరించి... వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. ఇక మాడవీధుల్లో భూగర్భ విద్యుత్ లైను ఏర్పాటు కూడా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోగా పూర్తి చేస్తామన్నారు. ఈ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ పనుల వలన ప్రస్తుతం కొంత అసౌకర్యంగా ఉన్నప్పటికీ... భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రజలు సహకరించాలని బియ్యపు మధుసూదనరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇక స్వర్ణముఖినదీ తీరం సుందరీకరణ పనులు వేగవంతంగా జరుగతున్నాయన్నారు. ఈ పనులు పూర్తయితే నదీ తీరం చూడముచ్చటగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముక్కంటి ఆలయాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. ఇక మహాశివరాత్రి పర్వదినాన భక్తుల సౌకర్యార్థం... ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటానికి గతంలో లాగే ఈ ఏడాది కూడా మహాలఘు దర్శనం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విధానం వలన సామాన్య భక్తులు ఇబ్బందులు పడరని ఆయన అభిప్రాయ పడ్డారు. పండుగ వేళ భక్తులకు సులభ దర్శనం కల్పించడమే తమ లక్ష్యమన్నారు. మహాశివరాత్రి సందర్భంగా గతంలో కంటే భిన్నంగా ఆలయ అలంకరణ చేస్తామన్నారు. పూల అలంకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. టూరిస్టు బస్టాండు, సన్నిధివీధిలోని స్నాన ఘట్టాల సమీపంలో భక్తుల సౌకర్యార్థం శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహాశివరాత్రి పండుగు రోజున స్థానికులకు ప్రత్యేక దర్శనం కోసం రాయితీ టికెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. గత ఏడాది కంటే భక్తులు రెట్టింపు సంఖ్యలో పండుగ వేళ వస్తారని తాము అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. 'మండలి' సమావేశంలో ఆమోదించిన అంశాలివే...శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్ట ప్రాంతంలో ఉన్న సిద్ధులయ్య స్వామి దేవాలయం ఆధునీకరణ చేయడం. స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ చేసే మార్గంలో ఉన్న పనస కోస ప్రాంతాన్ని ఆధునీకరణ చేయడం. ముక్కంటి ఆలయ అనుబంధ ఆలయమైన వేయి లింగాల కోన గోపురాన్ని నూతన నిర్మాణము చేయడం. స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ చేసే మార్గంలో ఉన్న మయూరి తీర్థం ప్రాంతం ఆధునీకరణ చేయడం. శుక బ్రహ్మాశ్రమం దగ్గర వున్న కోనేరును ఆధునీకరణ చేయడం.గిరి ప్రదక్షిణ మార్గంలో ఉన్న ఎదురు సేవ మండపానికి ప్రహరీ గోడ నిర్మాణం చేయడం. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మోసే మోత కూలీలకు డ్రస్ కోడ్ (యూనిఫాం) అమలు చేయడం. ఆలయం తరఫున కోమటివానిగుంట స్థలంలో నూతన కళ్యాణ మండపం నిర్మాణం చేయడం. అనుబంధ ఆలయాలకు ఇన్వెటర్స్ ఏర్పాటు చేయడం. స్వామి అమ్మవార్లకు నాలుగు మాడ వీధుల ప్రతి ఉత్సవానికి గుడ్డ సురిటీలకు బదులు వెండి సురిటీలు ఏర్పాటు చేయడం. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు, చెంగల్వరాయస్వామి బ్రహ్మోత్సవాలకు చెక్క పల్లకీలకు బదులు వెండి పల్లకీలు ఏర్పాటు చేయడం. వ్యాస పౌర్ణమి సందర్భముగా పంచమూర్తుల ఉత్సవాలకు శాశ్వత మండపం ఏర్పాటు. కార్తీక మాసంలో నదీ హారతుల కోసం స్వర్ణముఖి నది ఒడ్డున ఐదు దిమ్మెలతో జల వినాయకస్వామి దిగువ భాగాన మండపం నిర్మాణం చేయడం. యాగశాల, అష్టోత్తర కలశాభిషేకానికి 108 కలశములను వెండితో తయారు చేయడం. ఆలయంలో ప్రతి నిత్యం జరిగే దీపారాధనకు వెండి హారతులు ప్రస్తుతం రథ, చక్ర, కుంభ హారతులు పాడైపోయి వున్నందున వాటి స్థానములో వెండితో కొత్తవి ఏర్పాటు చేయడం. స్వామి అమ్మవార్లకు దీపారాధన సమయాన వాడే అద్దానికి వెండి ఫ్రేమ్ తో ఏర్పాటు చేయడం. ఆలయంలో జరిగే పవిత్రోత్సవాల్లో స్వామి వారి పాదుకలు ఏర్పాటు చేయడం. ప్రదోష ఉత్సవ మూర్తులకు ఇత్తడి గొడుగు ఏర్పాటు చేయడం. అమ్మవారి ఆలయములో ఉన్న శయన మందిరంలో నూతన మంచము ఏర్పాటు చేయడం. ప్రతి సోమ, శుక్రవారం పూలంగి సేవ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనానికి ఒకరికి రూ.500 టిక్కెట్టు నిర్ణయించడం. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కన్నప్ప స్వామికి చిన్న బండి (నాలుగు చక్రాలు) ధమరకం పెట్టుకొనుటకు చిన్న బండి ఏర్పాటు చేయడం. శ్రీకాళహస్తి చరిత్రకు మూలకారకుడైన దూర్జటి మహా కవి కాంస్య విగ్రహానికి సుపథ మండపంలో ఏర్పాటు చేయడం. కైలాస సదన్, గంగా సదన్ రూముల వివరములను తెలియజేసే డిస్ ప్లే బోర్డులను రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండు, బజారు కూడలి ప్రాంతంలో ఏర్పాటు చేయడం. దేవస్థానం లోపల ఉచిత సేవకులుగా పనిచేసే నిరుపేద బ్రాహ్మణులకు జీత భత్యాలను ఏర్పాటు చేయడం. గత 22 సంవత్సరాలుగా పారిశుద్ధ్య విభాగంలో పనిచేసే 46 మంది పొరుగు సేవల సిబ్బందిలో ప్రస్తుతము వయస్సు పైబడిన చేత వారి కుటుంబ పోషణ నిమిత్తం వారి కుటుంబ సభ్యులలో ఎవరికైనా ఉద్యోగ అవకాశం కల్పించు విధంగా చర్యలు తీసుకోవడం. అనుబంధ ఆలయాల్లోల దర్శన వేళలు, దేవాలయ విశిష్టత తెలియజేస్తూ బోర్డులు ఏర్పాటు చేయడం. తొట్టంబేడు మండలం సింగమాల గ్రామంలో వెలసియున్న వీరభద్రస్వామి ఆలయంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానమునకు అనుబంధము చేయడం. శ్రీకాళహస్తి మండలం అక్కుర్తిలో వెలసిన మూటాలమ్మ, సంకట విమోచన ఆంజనేయస్వామి ఆలయం, (బంగారమ్మ గుడి ప్రక్కన), అగ్రహారంలో ఉన్న శ్రీరామ మందిరం స్థిర, చర ఆస్తులన్నింటినీ ముక్కంటి ఆలయానికి అనుబంధము చేయడం. శ్రీరామ నవమి సందర్భముగా శ్రీకాళహస్తిలోని రామ మందిరానికి ప్రతి ఏటా దేవస్థానము నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమం చేపట్టడం. తిరుపతి జిల్లా లో వున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన వెంకటగిరి పోలేరమ్మ, తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ, రేణిగుంట కట్టపుట్టాలమ్మ, కనుపూరు మాతమ్మ, సూళ్ళూరుపేట చెంగా లమ్మ, పానగల్లు గంగమ్మ, బి.పి.అగ్రహారం గంగమ్మలకు ప్రతి సంవత్సరము శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము నుండి సారె సమర్పించడం. పంచభూత లింగాలైన ఏకాంబేశ్వరస్వామి వారి దేవాలయం పృథ్వీ లింగం (కంచి), జంబుకేశ్వరస్వామి దేవాలయం, జలలింగము (తిరుచ్చి), అరుణాచలేశ్వరస్వామి వారి దేవాలయం అగ్నిలింగం, (తిరువణ్ణామలై), నటరాజస్వామివారి దేవాలయం, ఆకాశలింగము, (చిదంబరం)కు ప్రతి ఏటా కార్తీక మాసంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.

కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

విశాలాంధ్ర - కుప్పం: క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా సంస్థ అధినేత డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొని గుడుపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల నందు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు వాలీబాల్ , కబడ్డీ పోటీలు నిర్వహించి, పోటీల్లో గెలుపొందిన వారికి జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం రోజున భహుమతులను అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భువనేశ్వరి , ఆంధ్రప్రదేశ్ కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల పార్టీ కాంగ్రెస్: మాజీమంత్రి చింతామోహన్

విశాలాంధ్ర- ఓజిలి: పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని శనివారం కాంగ్రెస్ కేంద్ర మాజీమంత్రి చంద్రమోహన్ తెలియజేశారు. శనివారం ఆయన జూడో యాత్రలో భాగంగా జోషుల వారి కండ్రిగ, పుణ్యాపల్లి తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు చేసి ప్రజలపై భారం మోపుతున్నాయని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ వర్క్ చేసిన వారికి ఇప్పటికీ బిల్లులు రాలేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలు సుఖశాంతులతో ఉన్నారన్నారు. మా నాయకుడు రాహుల్ గాంధీ జోడోయాత్ర విజయవంతంగా సాగుతుందన్నారు .అలాంటి రోజులు రావాలంటే కాంగ్రెస్ మరల అధికారంలోనికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడి వెంకటయ్య, పెంచలయ్య, భాస్కర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన్నవ గంగాధర ప్రసాద్ తిరుపతి పుట్టుపూర్వోత్తరాలు పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి: చరిత్రకు సాక్ష్యం తిరుపతి పుట్టుపూర్వోత్తరాలు పుస్తకమని విశ్రాంత తెలుగు ఆచార్యులు గార్లపాటి దామోదర నాయుడు కొనియాడారు.తిరుపతి చరిత్రకు సంబంధించి సీనియర్ పాత్రికేయులు, కవి, రచయిత మన్నవ గంగాధర ప్రసాద్ రాసిన తిరుపతి పుట్టుపూర్వోత్తరాలు పుస్తకం విశ్వశ్రీ సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని బైరాగి పట్టెడలో గల ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చెన్నై జనని సాహితీ సంస్థ ప్రతినిధి గుడిమెట్ల చెన్నయ్య మాట్లాడుతూ తండ్రి మన్నవ భాస్కర నాయుడు వారసత్వాన్ని కొనసాగిస్తూ పలు రచనలు రాసినా నేడు తిరుపతి పుట్టుపూర్వోత్తరాలు పుస్తకం ప్రచురించడం సంతోషమన్నారు.మరొక అతిథి రాఘవ శర్మ మాట్లాడుతూ ఈ పుస్తకం నేటి తరానికి, భవిష్యత్ తరానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు.రచయిత మన్నవ గంగాధర ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతిలో నేను తిరుగాడిన నాకు తెలిసిన,చూసిన సంఘటనలను సజీవ సాక్ష్యానికి నిదర్శనంగా ఈ పుస్తకం రాశానని ఈ పుస్తక ముద్రణకు వి.యల్.మోహన్ ఆర్థికంగా చేయూతనిచ్చి పుస్తక ఆవిష్కరణకు కారకులైనారని, ఈ పుస్తకం రాయడానికి తిరుపతికి చెందిన పలు పుస్తకాలు చదివి కొంత అవగాహన చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి స్వాగతం నెమిలేటి కిట్టన్న చేయగా వందన సమర్పణ శతావధాని ఆముదాల మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో రచయిత ఆర్.ఎం. ఉమామహేశ్వరరావు, విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షులు మల్లేశ్వరరావు,తమకు రాంచంద్రారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మంజనాథ, రచయిత్రులు సుమనశ్రీ, మస్తానమ్మ, కథా రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం, అరసం అధ్యక్షులు యువశ్రీ మురళి, రచయితలు గొడుగు చింత గోవిందయ్య, వాకా ప్రసాద్, నడ్డినారాయణ,గాలి గుణశేఖర్ నాయుడు మన్నవ మిత్రబృందం పాల్గొన్నారు.

చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించిన జెఈఓ

- మొదటి గుండె మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతం చేసిన వైద్యబృందానికి అభినందన

విశాలాంధ్ర - తిరుపతి : టిటిడి జెఈఓ సదా భార్గవి శనివారం అలిపిరి వద్ద చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ స్థలంలో షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి నెలాఖరులోపు మొదటి దశ పనులు పూర్తి చేయాలని ఆమె ఈఈ శ్రీ కృష్ణారెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా రోజువారీ పనుల పురోగతిని సమీక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆ తర్వాత జెఈఓ శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ ను సందర్శించి, ఆపరేషన్ థియేటర్, మెడికల్ స్టోర్, క్యాథ్ ల్యాబ్ మొదలైనవాటిని పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు, వారి సహాయకులకు ఆహ్లాదకరంగా ఉండేలా ఆసుపత్రి వెలుపల, లోపల పచ్చదనాన్ని పెంచాలని ఆమె డిఎఫ్ఓ శ్రీ శ్రీనివాస్ ను ఆదేశించారు. తల్లీబిడ్డ, తిరునామం, శంఖుచక్రాల ఆకారంతో మొక్కలు పెంచాలని సూచించారు. అదేవిధంగా మెరుగైన సమన్వయం కోసం ఇంజనీరింగ్ విభాగంలోని సివిల్, ఎలక్ట్రికల్, వాటర్‌వర్క్స్, విజిలెన్స్, హెల్త్ మరియు స్విమ్స్, బర్డ్, చిన్నపిల్లల ఆసుపత్రి రెసిడెంట్ డాక్టర్లతో వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని జెఈఓ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఇప్పటివరకు 1000కు పైగా గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించి ఎంతో మంది చిన్నారులకు కొత్త జీవితాన్ని అందించిన చిన్నపిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ గణపతి నేతృత్వంలోని వైద్యుల బృందాన్ని జెఈవో ప్రశంసించారు. రెండు రోజుల క్రితం ఆసుపత్రిలో తొలిసారిగా గుండె మార్పిడిని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరినీ అభినందించారు. గుండె మార్పిడి చేయించుకున్న బాలుడు తనతో మాట్లాడాడని చెప్పారం. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఆసుపత్రి ప్రత్యేక వైద్యుల బృందం బాలుడికి విజయవంతంగా చికిత్స అందించిందని, ఒక వారం పాటు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉంటాడని తెలిపారు. జెఈఓ వెంట ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, ఎస్ఇ ఎలక్ట్రికల్ శ్రీ వెంకటేశ్వర్లు,అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్,డిఇ సరస్వతి, డిఎఫ్ఓ శ్రీనివాస్, విజిఓ మనోహర్,రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్ తదితరులు ఉన్నారు.

ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత

ఓటుతోనే ప్రజామోదం పొందిన మంచి ప్రభుత్వం ఏర్పడుతుంది: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25 న జరగబోతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు ఓటర్ గా నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన బైక్ ర్యాలీని పాత మునిసిపల్ కార్యాలయం నుండి జెండా ఊపి జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శనివారం ఉదయం ర్యాలీని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ 2023 అనేది గత సంవత్సరం ఎవరైతే ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారో వాళ్ళందరికీ వెరిఫై చేసిన అనంతరం ప్రతి సంవత్సరం జనవరి 5 న ఓటరు జాబితా ప్రచురిస్తామని అన్నారు. కొత్తగా ఎవరైతే ఓటరుగా నమోదై ఉంటారో వారికి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు జనవరి 25వ తేదీన నేషనల్ ఓటర్స్ డే రోజున ఓటరు ఐడి కార్డులు అందజేస్తామని అన్నారు. ఈ అవగాహన ర్యాలీ, ఇతర కార్యక్రమాలు 18 సం. లు నిండిన ప్రతి ఒక్క పౌరుడు ఓటరు గా నమోదు చేసుకోవాలని, ఎవరు కూడా మిగిలి పోకుండా అందరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టే దిశలో స్వీప్ ప్రోగ్రాం కింద చేపట్టడం జరుగుతోందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చూసినా కూడా 18, 19 సం. నిండిన యువత ఇంకనూ ఓటరుగా నమోదు కాని వారు ఉన్నారని, వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. యువత దేశానికి వెన్నెముక అని, వారు ఓటు హక్కు పొందితే సరైన నాయకులను ఎన్నుకుంటారని, దానివలన సరైనటువంటి ప్రజామోదం పొందిన ప్రభుత్వం వస్తుందని తద్వారా భారతదేశం ప్రపంచ దేశాల్లో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయ పడ్డారు. కాబట్టి యువత ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాల్సిన అవసరం ఉందనీ, ఎప్పుడైనా ఏ రోజైనా ఓటరుగా అప్లై చేసుకోవచ్చని వెరిఫికేషన్ అనంతరం ఓటరుగా అర్హత ఉన్నట్లయితే వాళ్లందర్నీ కూడా మనం ఓటర్స్ గా నమోదు చేయడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. కావున ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోగలిగితే రాబోయేటువంటి ఎన్నికల్లో ఒక మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునేటటువంటి అవకాశం యువతకు అందుబాటులో ఉంటుందని అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం రోజున ఓటరు కార్డులు అందజేయడం జరుగుతుందని, ఆ తర్వాత కూడా దరఖాస్తు చేసుకున్న వాళ్ళకి వెరిఫికేషన్ అనంతరం అర్హత మేరకు వారి ఇళ్లకే ఓటరు కార్డులు పంపబడతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి అర్బన్ తాసిల్దార్ వెంకటరమణ, ఆర్ ఐ రామచంద్రా రెడ్డి, వివిధ శాఖల అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతరాలయ దర్శనానికి రూ.500టికెట్టు

- ధర్మకర్తల మండలి ఆమోదం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం కోసం రూ.500 టికెట్టు నిర్ణయించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శనివారం ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. ఈ మండలి సమావేశం సందర్భంగా అజెండాలో 30అంశాలు చేర్చి చర్చించారు. 19వ అంశంగా స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం కోసం ఒక్కొక్కరికి రూ.500 టికెట్టు ఖరారు చేయాలని పేర్కొన్నారు. ఈ అంశాన్ని ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు అందరూ ఆమోదించారు. దేవదాయశాఖ కమిషనరు ఆమోదం కోసం పంపారు. దేవదాయశాఖ కమిషనరు ఆమోదం పొందిన వెంటనే అంతరాలయ దర్శనం కోసం రూ.500 టికెట్టు నిర్ణయిస్తారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఇప్పటి వరకు శీఘ్ర దర్శనం కోసం అత్యధికకంగా రూ.200 టికెట్టు ఉంది. కమిషనరు ఆమోదం తెలిపితే అంతరాలయ దర్శనం టికెట్టే అధికమవుతుంది. కాగా ఆలయ చరిత్రలో అంతరాలయ దర్శనం కోసం టికెట్టు ప్రవేశ పెట్టడం ఇదే తొలిసారి. ధర్మకర్తల మండలి తీర్మానంపై భక్తుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులును వివరణ కోరగా... అంతరాలయ దర్శనం కోసం రూ.500 టికెట్టు నిర్ణయించి ఆమోదం తెలిపిన మాట వాస్తవమేనని చెప్పారు. ఈ టికెట్టుగతోనే భక్తులకు అంతరాలయ దర్శనంతో పాటు శీఘ్ర దర్శనం కల్పిస్తామన్నారు.

వైభవంగా భావన రుషి పురవిహారం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణం పద్మశాలి వీధిలో వెలసిన పద్మశాలి కుల దైవం భద్రావతి సమేత భావన రుషి వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా శనివారం స్వామి అమ్మవార్ల పురవిహారం వైభవంగా నిర్వహించారు. పద్మశాలిపేటలో ఈ ఊరేగింపు జరిగింది. మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు, పండరి భజన మధ్య పురవీధుల్లో ఊరేగుతున్న భద్రావతి సమేత భావన రుషిని దర్శించుకోవడం కోసం భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఆప్కో డైరెక్టర్ మిద్దెల హరిని పద్మశాలి కుల పెద్దలు దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద విశ్రాంత తహసీల్దారు పూల ముని కృష్ణయ్య, సంఘ సభ్యులు జింకా మాణిక్యం, నాగ సుబ్రహ్మణ్యం, నేలి వెంకటేశు, చంద్ర శేఖర్, శింగిరి శేఖర్, నెల్లూరు రాఘవులు, బొజ్జముని ప్రభాకర్, వాసు నాగార్జున, పైడి రాఘవ, బాలాజీ, జనార్ధన్, మణి, లక్ష్మయ్య, జయకృష్ణ, జగ్గ, ముని చంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

రామచంద్ర యాదవ్‌కు వై ప్లస్ కేంద్ర భద్రత

- ఢిల్లీ నుండి పుంగనూరు చేరుకున్న సాయిధ బలగాలు

విశాలాంధ్ర - పుంగనూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రముఖ పారిశ్రామికవేత్త రాష్ట్ర యువ నాయకులు రామచంద్రా యాదవ్ కు వై ప్లస్ కేంద్ర భద్రత ఏర్పాటు పై ఆయన శనివారం రోజున విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలో భాగంగా నేను ఏ కార్యక్రమం చేపట్టిన వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారుల ద్వారా అడ్డుకోవడం జరుగుతుందని తెలియజేశారు రైతుల సమస్యల వల్ల కార్యక్రమం చేయాలన్న పోలీసుల ద్వారా అడ్డుకోవడం తో పాటు నన్ను గృహ నిర్బంధం చేయడం జరిగిందన్నారు వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా అనేకమంది నిరుద్యోగులు బయట ప్రాంతాల్లో వలస కూలీలుగా పనిచేస్తున్నారని గుర్తించి నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా మెగా జాబు మేళ ఏర్పాటు చేస్తే దాన్ని కూడా అడ్డుకోవడం జరిగిందన్నారు రాజ్యాంగబద్ధంగా నాకున్న హక్కుల మేరకు ప్రజాసేవ చేయడానికి ముందుకు వెళితే ఎక్కడికక్కడ వైసిపి నాయకులు గుండాలు నన్ను అడ్డుకొని ఇబ్బంది పెట్టడం జరిగిందని నన్ను అడ్డుకున్న వారిపై విమర్శలు చేయడంతో వైసిపి నాయకులు గుండాలు నా ఇంటిపై దాడి చేసి నన్ను హతమార్చాలని చూడడం జరిగిందన్నారు దీనిపై కేంద్ర హెూమ్ శాఖ మంత్రివర్యులు అమీషాకు ఫిర్యాదు చేయడంతో నాకు వై ప్లస్ కేంద్ర భద్రత 6о6 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వారు శనివారం రోజున మా నివాసమునకు చేరుకోవడం జరిగిందన్నారు ఈ భద్రత ఏర్పాటు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఈ భద్రత వలన ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేసి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు.

బాల్య వివాహాల కట్టడికి కృషి చేయాలి - డిఆర్డిఏ పిడి తులసి

విశాలాంధ్ర - చిత్తూరు : బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, బాల్య వివాహాల కట్టడికి స్వయం సహాయక సంఘాలు కృషి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాల కట్టడికి మరింత కఠిన చర్యలు చేపట్టిందని ఇందుకోసం ప్రత్యేక చట్టాలను అమలులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు . ఈ వివాహాల వల్ల శారీరకంగా మానసికంగా చోటు చేసుకునే అనర్థాల గురించి, బాల్య వివాహ నిరోధక, ఫోక్సో చట్టాల ప్రకారం విధించే శిక్షలపై ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ తాజా ఉత్తర ప్రకారం మైనర్ బాలికను వివాహం చేసుకున్న వరుడుకి రెండేళ్లు జైలు శిక్ష తో పాటు లక్ష రూపాయలు జరీమాన విధించడం జరుగుతుందని, పదహారేళ్లలోపు బాలిక వివాహం చేసుకొని సంసారం చేస్తే 20 ఏళ్లకు పైగా కఠిన కారాగార శిక్ష తో పాటు ఇందు ప్రోత్సహించిన తల్లిదండ్రులు బంధువుల పైన కూడా కేసు లు నమోదు చేయడం జరుగుతున్న విషయాన్ని ప్రజలకు తెలపాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే సమీపంలోని డి ఆర్ డి ఏ, శిశు సంక్షేమ శాఖ అధికారుల కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ లో స్వయం సహాయ సంఘాల కీలకపాత్ర వహించాలని తెలిపారు.

నేడే పోలీస్ నియామక రాత పరీక్ష. - 33 కేంద్రాల ఏర్పాటు

విశాలాంధ్ర - చిత్తూరు : ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ వ్రాత పరీక్షను ఆదివారం చిత్తూరులో నిర్వహించనున్నారు. ఇందుకోసం పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది . ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రిలిమినరీ వ్రాత పరీక్ష జరగనున్నది ఇందుకుగాను జిల్లాలో మొత్తం 33 సెంటర్లు ఏర్పాటు చేశారు . ఈ పరీక్షలకు మొత్తం 12,196 మంది అభ్యర్థులు హాజరు కానుండగా ఇందులో 9719 పురుషులు, 2477 మహిళలు ఉన్నారు. ఉదయం 9 గంటల నుండి వ్రాత పరీక్ష రాసే సెంటర్ లకు అభ్యర్థులను అనుమతిస్తారు . ఉదయం 10 గంటలకి ఒక నిమిషం దాటినా అభ్యర్థులను అనుమతించడం జరగదని అధికారులు తెలిపారు . అభ్యర్థులు ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగానే పరీక్ష కేంద్రాలకు హాజరు కావాల్సి ఉంటుంది. . పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ తో పాటు పటిష్టమైన బందోబస్త్ అమలు చేయనున్నారు . పోలీసు అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్లు ఈ పరీక్షలను పర్యవేక్షించున్నారు . అభ్యర్థులు వెంట తెచ్చుకునే విలువైన సామాన్లు వారే సొంతంగా భద్రపరచుకోవాల్సి ఉంటుంది. రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించే నియమ నిబంధనలు పాటించాలి. మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచ్, బ్లూటూత్ తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ పరీక్ష హాల్లోకి అనుమతించరు. అభ్యర్థులు విధిగా హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ పరంగా ఆధార్‌కార్డ్‌తదితరగుర్తింపు కార్డును కూడా తీసుకురావాల్సి ఉంటుంది అని అధికారులు తెలిపారు.

సిపిఐ పోరుబాట పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో ఫిబ్రవరి 22వ తేదీన పోరుబాట కార్యక్రమం నిర్వహించిన అన్నట్లు రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు అన్నారు. శనివారం కార్వేటి నగరంలోని గాండ్ల మిట్ట కూడలి వద్ద పోరుబాటకు సంబంధించి న వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. వైసిపి ప్రభుత్వం హయాములో అవినీతి అక్రమ కేసులు తప్ప అభివృద్ధి లేదని ఆరోపించారు. పాదయాత్రలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలైన సిపిఎస్ రద్దు, కాం ట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చి నేటికి మూడున్నర సంవత్సరాలు పూర్తవుతున్న అమలకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అలాగే ఒక్క పరిశ్రమ తీసుకు రాలేదని ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయిందని దుయ్యపట్టారు. ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ఎస్ నాగరాజు, జీడి నెల్లూరు సిపి ఐ ఇంచార్జ్ మార్ కొండయ్య మండల సిపి కార్యదర్శి వసంత రాయలు, మోహన్ దొరస్వామి తదితరులు పాల్గొన్నారు. పోరుబా టపై వాల్ పోస్టులను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర సిపి కార్యవర్గ సభ్యులు రామానాయుడు తదితరులు.

ఆస్తి పన్ను వసూళ్ల కుప్రత్యేక డ్రైవ్.. కమిషనర్ డా. జె అరుణ

విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూరు నగరపాలక సంస్థకు అధిక మొత్తంలో ఆస్తి పన్ను చెల్లించాల్సిన బకాయిదారులపై సత్వరం చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ డా. జె అరుణ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక కార్యాలయంలో పన్నుల వసూళ్లపై సహాయ కమిషనర్ గోవర్ధన్, ఆర్ఐలు, వార్డు అడ్మిన్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... అన్ని వార్డు పరిధిలో ఆస్తిపన్ను వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. ప్రధానంగా పాత బకాయిలు పూర్తి స్థాయిలో వసూలు చేయాలని, అధిక మొత్తంలో ఆస్తిపన్ను బకాయి పడ్డ వారి ఆస్తులకు సంబంధించి సత్వరం నోటీసులు జారీ చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయిలో పన్నులు వసులు చెపట్టాలని, ఇందుకోసం ఆర్ఐలు, అడ్మిన్ కార్యదర్శులు రోజువారి, వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. వార్డుల వారీగా ఆస్తి పన్ను డిమాండ్, వసూలు, పాత బకాయిలపై సంబంధిత ఆర్ఐలు, అడ్మిన్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. రోజువారి వసూలు చేసిన పన్నుల వివరాలను సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఆర్ఐలు, వార్డు అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో గాయపడ్డ వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : అగ్ని ప్రమాదంలో గాయపడి తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ తిప్పక్క (58) అనే వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోగిలేరు పంచాయతీ పొట్టగానిపల్లెకు చెందిన లేట్ వెంకటేష్ భార్య తిప్పక్క కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడేది. ఈ వ్యాధిని నయం చేసుకోవడానికి రోజూ మాత్రలను తాగేది. ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీ వేకువజామున ఆమెకు కడుపులో మంట రావడంతో తిప్పక్క టీ పెట్టడానికి ఇంట్లో గ్యాస్ స్టవ్ వెలిగించింది. ప్రమాద వశాత్తు ఆమె చీరకు మంటలు వ్యాపించడంతో కేకలు వేసింది. పక్క గదిలోనే నిద్రిస్తున్న ఆమె కుమారుడు హరికృష్ణ వెంటనే లేచి దుప్పటిని తిప్పక శరీ రంపై కప్పి మంటలను ఆర్పాడు. అయితే అప్పటికే ఆమె శరీర భాగాలు అక్కడక్కడ కాలడంతో వెంటనే 108 సహాయంతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు అదేరోజు సాయంత్రం తిరుపతి రుయా ఆసుపత్రికి మెరుగైన చికిత్స కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం తిప్పక్క మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు హరికృష్ణ ఫిర్యాదు మేరకు పెద్దపంజాణి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధితుల పక్షాన సిపిఐ పోరుబాట

జగనన్న ఇంటి నిర్మాణానికి 1,80,000ను ఐదు లక్షలకు పెంచాలి - కాలనీలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జగనన్న ఇంటి నిర్మాణానికి ఇస్తున్న 1,80,000 ఐదు లక్షలకు పెంచాలని అదేవిధంగా కాలనీలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం కార్వేటి నగర్ మండలం పద్మ సరస్సు వద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీలో లబ్ధిదారులతో మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం తమకు 1,80,000 మంజూరు చేసిందని అయితే అప్పులు చేసే దాదాపుగా 8 లక్షల రూపాయలు అదనంగా అయిందన్నారు. ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు మౌలిక వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంటికి నిర్మాణ సామాగ్రి ధరలు అమాంతరంగా పెరిగిన నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సిమెంటు, స్టీలు, ఇటుకలు, ఇసుక, కంకర ధరలు పెరగడంతో పాటుగా కూలీల ధరలు కూడా బాగా పెరిగిపోయిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం నేటి వరకు 50 శాతం కూడా పూర్తి చేయకపోవడంతో విఫలమైందన్నారు. ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో ఒక్క సెంటు భూమి, గ్రామీణ ప్రాంతాలలో ఒకటిన్నర సెంటు భూమి ఇవ్వడంతో ఆ కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వీటిని ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు భూమి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 20 23, జనవరి 17 నుండి ఫిబ్రవరి 22 వరకు సంతకాలు సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి ఆరవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు, ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్రస్థాయి మహా ధర్నాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, జీడి నెల్లూరు నియోజకవర్గ సిపి ఐ ఇన్చార్జ్ మార్ కొండయ్య, మండల కార్యదర్శి వసంత రాయలు,, శ్రీరంగరాజపురం మండల కార్యదర్శి మోహన్, దొరస్వామి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగాసమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ ఎం బసిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంజనీరింగ్ విద్యార్థులకు రోడ్డు భద్రతపైఅవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడప రాదని మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడపరాదని విద్యార్థులకు సూచించారు. కార్లు వ్యాన్లు నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పక ధరించాలని తద్వారా ప్రమాదాలను నివారించి మనుషుల ప్రాణాలనుకాపాడు గలుగుతామని తెలిపారు. ప్రమాదాలకు సంబంధించిన వీడియోలనుఫోటోలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మధుసూదన్,మురళి, అధ్యాపకులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని మొరం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రమును జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె మురళీకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ పంట నమోదును ఏ విధంగా జరుగుతుందనితెలుసుకున్నారు. దోసకాయ పొలంలో ఈ పంట నమోదునుసమీక్షించారు. మొరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు రామకృష్ణ పొలమును సందర్శించారు. పలమనేరు డివిజన్ స్థాయి వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశంలో పాల్గొని ప్రభుత్వ పథకాలను ఆదేశాలను పాటించాలనిసూచించారు. అనంతరం రైతు భరోసా కేంద్రం సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలోఏడిఏ అన్నపూర్ణాదేవి,ఏవోలు సంధ్య,గీతా కుమారి,అమృతవల్లి, మురళీకృష్ణ, అమృత, రాజ్యలక్ష్మి,నాగరాజ,రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన

పలమనేరు - విశాలాంధ్ర: 34వ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం ఏపీ ప్రభుత్వం చేపడుతున్న 2023 సంవత్సరమునకు గాను రవాణా శాఖ 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు రహదారి పై వస్తున్న లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. స్థానిక ఆర్టీవో చెక్ పోస్ట్ వద్ద ట్రాక్టర్ ట్రైలర్ టాక్స్ డ్రైవర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. సీఎంవి రూల్స్ 1989 యాక్ట్ 104 ప్రకారము ట్రాక్టర్ ర్యాలీ వెనుక ఎరుపు రంగు రిఫ్లెక్స్ టేపు అంటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారి ఆంజనేయ ప్రసాద్, పద్మ భూషన్ రెడ్డి, విలేకరులతో మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలునడపరాదని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనను తప్పకుండా పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు.

గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహించే గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర సర్వీస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి అరవింద్, వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా మహిళా కార్యదర్శి పార్వతి అన్నారు. పులిచెర్ల మండలం మంగళంపేట లో శనివారం గ్రీన్ అంబాసిడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని , గుర్తింపు కార్డులు ఇవ్వాలని, యూనిఫామ్, న్యాప్ కిన్స్ ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఈఎస్ఐ సౌకర్యం, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు ఈ సమావేశంలో గ్రీన్ అంబాసిడర్లు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

విశాలాంధ్ర - గంగవరం:రోడ్డు ప్రమాదా లు నివారిద్దమని ఉప కమీషనర్ బసిరెడ్డి అన్నారు. శనివారం మథర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో రవాణా శాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై వాహన చోదకులు అతివేగం ప్రమాదకరమనీ, ద్విచక్రవాహనంపై వెళ్ళేవారు హెల్మెట్ వేసుకోవడం తప్పనిసరిగా ధరించాలని,మత్తు సేవించడం,సీట్ బెల్ట్ పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం రాజేంద్ర రెడ్డి, రవీంద్రబాబు, సునీల్, రవాణా శాఖ అధికారులు మధుసూదన్ పాల్గొన్నాను.

టిడిపి నాయకులు హైదరవల్లి మృతి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం మంగళంపేట టిడిపి నాయకులు హైదరవల్లి(72) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. పులిచెర్ల మండలం టిడిపి అధ్యక్షులు కృష్ణమూర్తి నాయుడు ఉపాధ్యక్షులు ఇనాయ్ తుల్లా, టిడిపి నాయకులు రామ్మూ ర్తి, ప్రభాకర్ ,మునీంద్ర, సయ్యద్ , అహ్మద్ బాషా, అల్తాఫ్ లు ఆయన భౌతికయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రవికుమార్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

- టిడిపి దళిత నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : తెలుగుదేశం పార్టీనాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ తోటి రవికుమార్ కు జీడి నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర టిడిపి నాయకులను మండల టిడిపి దళిత నాయకులు మాజీ ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి తలారి మునికృష్ణ, మాజీ ఎంపీటీసీలు గంగా ధరం గురుస్వాములు కోరారు. శనివారం కార్వేటి నగరం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రవికుమార్ టిడిపి పార్టీకి ఎనలేని కృషి చేయడం జరిగిందని, అదే విధంగా నియోజకవర్గంలో బంధు వర్గం కూడా బాగా ఉందన్నారు. ప్రజాభిమానం కలిగి అందరినీ కలుపుకొని వెళ్లే వ్యక్తి అనిపేర్కొన్నారు. పార్టీ అధిష్టానం గుర్తించిఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతున్నారు. ఈ సమావేశంలో మండల యువత అధ్యక్షులు తోటి మురళి,మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, సీనియర్ నాయకులు చెల్లయ్య, కడప రవి, మనీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మిక ఖర్చు చేయాలి

- సంతకాల సేకరణ

విశాలాంధ్ర - తిరుపతి: వైకుంటపురం మార్చే దగ్గర మున్సిపల్ ఆఫీస్ సెంటర్ దగ్గర భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు గురించి అవగాహన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు రెండు రోజులుగా తిరుపతి మహానగరంలో అడ్డాల వద్ద షెల్టర్ ఏర్పాటు చేయాలని సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయాలని 2018 నుండి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ రిలీజ్ చేయాలని జీవో నెంబర్ 17 వల్ల దారి మళ్లిన డబ్బులను సంక్షేమ బోర్డు కు జమ చేయాలని భవన నిర్మాణ కార్మికులకు అవగాహన తెలియజేయడం జరిగింది పట్టణ ప్రాంతాల్లో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పక్కా గృహాలు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఒక సక్రమంగా అమలు చేయాలని సిమెంటు స్టీలు ధరలు తగ్గించాలని భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వదిలి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నిధులు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా భవన నిర్మాణ కార్మికులకు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కే వై రాజా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు భవన నిర్మాణ కార్మిక సంఘం తిరుపతి నగర అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు హరిబాబు శెట్టిపల్లి రవి ఆదాము కొండయ్య వెంకటేష్ మురుగయ్య తాతయ్య ఈశ్వరయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

అప్పుల్లో ఉన్న లబ్ధిదారులను డిప్యూటీ సీఎం ఆదుకోవాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు

విశాలాంధ్ర -కార్వేటినగరం : జగనన్న కాలనీలలో ఇల్లు నిర్మిస్తున్న లబ్ధిదారులు చాలామంది అప్పుల లో కూరుకుపోయి ఉన్న సంఘటన జీడి నెల్లూరు నియోజకవర్గ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఇలాకా లో ఉంది కార్వేటి నగరం మండలం పద్మ సరస్సు వద్ద నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీ లేఅవుట్‌లో చాలామంది లబ్ధిదారులు డబ్బులు చాలక పోవడంతో మూడు ఆరు,, పది రూపాయల వడ్డీ తెచ్చి నిర్మాణాలు చేపడుతున్నట్లు పేర్కొ న్నారు. ఎస్సీ ఎస్టీలను డిప్యూటీ సీఎం నారాయణస్వామి ప్రభుత్వ అధికారు లతో మాట్లాడిఐదులక్షలుఎస్సీ,ఎస్టీసబ్‌ప్లాన్‌కిందఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ - కార్వేటినగరం : మండలంలోని సిడి కండి గ్రామానికి చెందిన ఆకుల ధనమ్మ ఐదవ వర్ధంతి సందర్భంగా వైసిపి నాయకులు ఆకుల గోపి మరియు సర్పంచ్ ఆకుల మంగమ్మ వీరితల్లి జ్ఞాపకార్థము కార్వేటినగరం వృద్ధాశ్రమంలోనే వృద్ధులకు శని వారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానంతో పాటు స్వీ ట్లు పండ్లు పంపిణీ చేశారు. ఇదే విధంగా ప్రతి ఏడాది అన్నదానం చేస్తా మని వృద్ధులకు తెలియజేశారు. సిడి కండిగ్రామ పెద్ద లక్ష్మీపతి రెడ్డి ఆకుల చైతన్య, రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.

కోగిలేరులో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని బసవరాజు కండ్రిగ, కోగిలేరు, పొట్టగానిపల్లె, చీకలదిన్నేపల్లి గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే ఎవరికైనా జ్వరాలు వస్తే నిర్లక్ష్యం చేయక వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని సూచించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించడం ద్వారా అంటు రోగాలను నివారించవచ్చని తెలియజేశారు. ఇక పారిశుధ్య చర్యల్లో భాగంగా ముందస్తుగా దోమలు, ఈగల నివారణ కొరకు బ్లీచింగ్ పౌడర్ మరియు హైపోక్లోరైడ్ ద్రావణాన్ని మురుగనీటి కాలువలు, రోడ్లు, ఇంటి పెరట్లలో పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వరందామ, పంచాయతీ కార్యదర్శి గణపతి పాల్గొన్నారు.

గ్రామానికి విద్యుత్ సమస్యను పరిష్కరించిన ట్రాన్స్ కో ఏఈ

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం పాళెం పంచాయితీ వడ్డె పల్లెకు విద్యుత్ సమస్య ఎదురవడంతో ట్రాన్స్ కో ఏ ఈ పురుషోత్తం కు గ్రామస్తులు తెలపడంతో వెంటనే సమస్యను పరిష్కరించాలని ట్రాన్స్ కో సిబ్బంది అసిస్టెంట్ లైన్ మెన్ వెంకటరమణారెడ్డి, కల్లూరు ఎనర్జీ అసిస్టెంట్ హిమ శేఖర్, సురేష్ లు గ్రామానికి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఏఈ ఆదేశించారు. హిటాచ్ సహాయంతో విద్యుత్ సమస్యను సిబ్బంది పరిష్క రించారు. రాత్రి సమయంలో సమస్యను తెలుసుకొని పరిష్కరించినందుకు ఏఈ కి, సిబ్బందికికు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

భక్తుల్లో భగవంతుడిని చూడండి: టిటిడి జెఈఓ

విశాలాంధ్ర - తిరుమల: శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులను భగవంతుడితో సమానంగా చూడాలని, వారితో గౌరవ మర్యాదలతో వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని టిటిడి జెఈవో సదా భార్గవి కార్పొరేషన్ ఉద్యోగులను కోరారు. టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ లో చేరిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపు కార్డుల జారీని జెఈఓ ప్రారంభించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో శనివారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన దాదాపు 30 మంది కార్పొరేషన్ ఉద్యోగులకు జెఈఓ చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జెఈఓ మాట్లాడుతూ టిటిడిలో వివిధ సొసైటీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అప్పటి ఈవో జవహర్ రెడ్డి, ప్రస్తుత ఈవో ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కార్పొరేషన్ ఉద్యోగులకు మేలు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఆర్జిత సెలవులు వర్తింపచేశామని, ప్రమాదవశాత్తు ఉద్యోగి మరణిస్తే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కల్పించామని, గ్రాట్యూటీ చెల్లిస్తామని తెలియజేశారు. అదేవిధంగా గుర్తింపు కార్డుతో సుపథం మార్గం ద్వారా కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకునే అవకాశం కల్పించామని, రూ.20 చొప్పున నెలకు 10 లడ్డూలు సబ్సిడీపై పొందే అవకాశం ఇచ్చామని తెలియజేశారు. ఇటీవల వేతనాలు కూడా పెంచామన్నారు. నెలకు రూ.1000 అద్దెతో క్వార్టర్స్ కేటాయించామని, త్వరలో వీటికి మరమ్మతులు పూర్తి చేసి ఉద్యోగులకు అందిస్తామని తెలియజేశారు. కార్పొరేషన్ సీఈఓ శేష శైలేంద్ర మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం టిటిడి యాజమాన్యం ఎంతో ఉన్నతంగా ఆలోచించి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. టిటిడికి అవసరమైన అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని ఇకపై కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసి అందజేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతినెలా ఒకటో తేదీలోపే ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో వేతనాల సొమ్ము జమ చేస్తున్నట్టు తెలిపారు. కార్పొరేషన్ ఉద్యోగులు క్రమశిక్షణతో నిజాయితీగా పనిచేసి సంస్థకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి పిఆర్ఓ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీగా ఆర్ .వంశీ రాజా



విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా కామన్ ఎగ్జామి నేషన్ బోర్డు సెక్రటరీగా నియమితులైన జడ్పీ హైస్కూల్ , ఎమ్మార్ పల్లి ప్రధానోపా ధ్యాయులు ఆర్ .వంశీ రాజా ని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు) పక్షాన కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో ఎస్టియు నాయకులు ధనుంజయ నాయుడు, గాజుల నాగేశ్వరావు ,మునికృష్ణ నాయుడు జగన్నాథం, మురళీ కృష్ణ,రామాంజనేయులు,వాసు,శ్రీనివాసులు,అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు,బాలింతలకు వైయస్సార్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు మండలం ఇరుగుళం అంగన్వాడి వన్ కేంద్రంలో పలువురు గర్భవతులకు, బాలింతలకు వైయస్సార్ కిట్లను వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు.శనివారం అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన వైయస్సార్ కిట్లను బాలింతలకు, గర్భవతులకు అందించారు.ఇందులో భాగంగానే అటుకులు,జొన్న పిండి,రాగి పిండి,బర్ఫీ, ఎండు ఖర్జూరం,బెల్లం తదితర పౌష్టికాహార వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. దీంతోపాటు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాలలోపు అంగన్వాడీ పిల్లలకు బాలామృతం,కోడిగుడ్లు,పాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడి కేంద్రాలకు బలవర్ధకమైన పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామన్నారు.పైగా రక్తహీనత లోపించకుండా గర్భవతులకు, బాలింతలకు వైయస్సార్ కిట్లు పంపిణీ అవుతున్నట్టు ఆయన గుర్తుచేశారు.వీటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులు కావాల న్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త మేనక, మహిళా పోలీసు శంకరమ్మ, ఏఎన్ఎం శ్రీజ, వైఎస్ఆర్సిపి నాయకులు అజిత్,నరేష్ రెడ్డి,శశికిరణ్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, పలువురు గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

సుధాలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్. సుధాలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈమె అదే విభాగం అధ్యాపకులు ఆచార్య ఎం. ఉషారాణి మార్గదర్శకత్వంలో 'ఏ నావెల్ అండ్ ఎఫీషియెంట్ హైబ్రిడ్ అప్రోచెస్ ఫర్ మల్టీ డాక్యుమెంట్ టెక్స్ట్ సమ్మరైసేషన్ యూజింగ్ డీప్ లర్నింగ్ మోడల్స్' అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ ప్రకటించినట్లు పేర్కొన్నారు.

స్విమ్స్ నందు ఇక పై ప్రతిరోజు ఆంకాలజీ (క్యాన్సర్)ఒ.పి.వైద్య సేవలు

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ సిమ్స్ హాస్పిటల్ నందు ఇకపై ప్రతిరోజు ఆంకాలజీ (క్యాన్సర్) వైద్య సేవలో ప్రతిరోజు నిర్వహించబ డతాయని సిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. రామ్ తెలియజేశారు. రోజురోజుకు పెరుగుతున్న క్యాన్సర్ రోగులకు అనుగుణంగా మెడికల్ అంకా లజీ, సర్జికల్ ఆంకాలజీ,రేడియేషన్ ఆంకాలజీ వైద్య సేవలు సోమవారం నుండి శనివారం వరకు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఆసుపత్రి నందు నిర్వ హించబడుతుంది. ఉదయం 7:00 గంటల నుండి 11:00 గంటల వరకు ఓపి ఇవ్వబడుతుంది.కావున క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకున వలసిందిగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్. బి.వెంగమ్మ తెలియజేశారు.

సిఎం సహాయనిధి చెక్ పంపిణి

విశాలాంధ్ర- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని నీర్పాకోట గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి బాధితులకు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అనారోగ్యముతో బాధపడుతు కార్పొరేట్ వైద్యం చేసుకున్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మండలంలో ఎంతోమందికి సహాయం అందించి ఆదుకోవడం జరిగిందన్నారు, నీర్పాకోట గ్రామంలో వేణు భార్య జొన్న గడ్డల రేవతి అనారోగ్యంతో తమిళనాడు రాయ వేలూరు లో కార్పొరేట్ వైద్యం చేసు కున్నది. అధిక ఖర్చులు కావడంతో ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా సుమా రు 50 వేల రూపాయలు నగదు అందించి వారిని ఆదుకోవడం జరిగిందన్నారు వ్యవసాయ సలహా మండల చైర్మన్ తులసి యాదవ్ చెక్కు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేవీప్రసాద్ 'లోపలిమాట'ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర - తిరుపతి : శ్రీకాళహస్తికి చెందిన కథా రచయిత, అరసం కార్యవర్గ సభ్యులు దేవీప్రసాద్ ఒబ్బు రచించిన 'లోపలిమాట' పుస్తకాన్ని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి శనివారం సాయంత్రం తిరుపతిలో పద్మావతి పురంలోని తన నివాసంలో ఆవిష్కరించారు. సాహిత్యం అనేది సమాజంలో చైతన్యాన్ని సుసంపన్నం చేస్తుందని భూమన ఈ సందర్భంగా అన్నారు. లోపలి మాట వంటి అంతరంగ విశ్లేషణలతో కూడిన రచనలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తక రచయిత దేవీప్రసాద్ ఒబ్బు మాట్లాడుతూ ప్రతి మనిషికీ వారి అంతరంగమే గొప్ప స్నేహితుడు అని.. మనం చేసే పనులను అంతరంగం ఎదుట తూకం వేసి చూసుకుంటూ ఉంటే వ్యక్తిత్వం మెరుగుపడుతుందని అన్నారు.సమాజంలోని భిన్న పోకడలను, సామాజిక పతనాలను గమనించిన తన అంతరంగంలోని మథనానికి అక్షర రూపమే ఈ 'లోపలి మాట' వ్యాసాలు అని వివరించారు. ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక సమన్వయకర్త సాకం నాగరాజ, అరసం అధ్యక్షులు యువశ్రీ మురళి, కథా రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం,బి.ఎన్.రెడ్డి,పార్థి బాలాజీ, మురళి, సూరి తదితరులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అఖిల భారత విశ్వవిద్యాలయాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎన్ హారిక ఎంపిక అయ్యింది. ఎస్వీ యూనివర్సిటీలో జరిగిన అంతర కళాశాల పోటీల సెలక్షన్స్‌లో అఖిల భారత విశ్వవిద్యాలయాల బాల్ బాడ్మింటన్ పోటీలకు శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యా ర్థిని ఎంపికైనట్లు ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఎ. నరసింహ రావు శనివారం తెలిపారు. ఎస్వీ యూనివర్సిటీలో అంతర కళాశాలల పోటీలలో జరిగిన సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు ఎన్.హారిక (థర్డ్-బీఎస్సీ) ఎంపిక అయినట్లు చెప్పారు. ఈ నెల 27 నుంచి చెన్నై లోని బి.ఎస్ అబ్దుర్ రెహమాన్ క్రిసెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నందు జరిగే పోటీలలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తరపున తమ విద్యార్థిని ఆడను న్నట్లు తెలిపారు. ఈ మేరకు కళాశాల లోని ఇన్చార్జి ప్రిన్సిపల్/ వ్యాయామ అధ్యాపకులు ఎ.నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ దీన్ దయాల్, ఇతర ఉపాధ్యాయ బృందం హారిక కు అభినందనలు తెలిపారు.

మహిళలు ఫిజియోథెరపీపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - పాకాల : మహిళలందరూ ఫిజియోథెరపీ పై అవగాహన కలిగించుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పాకాల జడ్పీటిసి పద్మజా రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పట్టణంలోని వెలుగు కార్యాలయంలో హైదరాబాద్ కు చెందిన నిజాం ఇన్స్టిట్యూట్ వైద్యులు డాక్టర్ సంతోష్ కుమార్ ఫిజియోథెరపీకి సంబంధించిన విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మజా రెడ్డి మాట్లాడుతూ నేటి రోజులలో మహిళలు పని ఒత్తిడి వలన ఆరోగ్యం పై శ్రద్ధ చూప లేకపోతున్నారని అలా కాకుండా ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఫిజియో థెరపీపై అవగాహన పెంచుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కోమలాదేవి మండల మహిళా సమాఖ్య అధ్యక్ష , కార్యదర్శులు ,సీసీలు , పాల్గొన్నారు.

కామ్రేడ్ లెనిన్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర -తిరుపతి: కామ్రేడ్ లెనిన్ 99వ వర్ధంతి సందర్భంగా గంధమని శివయ్య భవన్లో శనివారం ఉదయం 11:30 నిమిషాలకు జిల్లా సిపిఐ నాయకత్వం కామ్రేడ్ లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు కే కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రపంచ గమనాన్ని ప్రజావక్షం మార్చి కార్మిక రాజ్యాన్ని స్థాపించి పెట్టుబడిదారి వర్గాల గుండెల్లో దడ పుట్టించినవాడు లెనిన్ .ఈ ప్రపంచానికి ఎంతో ఆదర్శప్రాయుడు మార్క్స్ ఏంగిల్స్ ల సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మించి కార్మిక వర్గం నాయకత్వాన విప్లవాన్ని విజయవంతం చేసి నాడు. లెనిన్ ప్రపంచంలోని తాడిత పీడిత ప్రజానీకానికి ఆదర్శప్రాయుడు మారజాన్ని నిర్దిష్ట పరిస్థితులకి అనుగుణంగా అమలు జరిపి పీడిత ప్రజలకు విముక్తి సాధించి సోషలిజం వైపు ప్రపంచ గమనాన్ని నడిపిన మహా మేధావికి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య విశ్వనాథం కే రాధాకృష్ణ ప్రజా సంఘాల నాయకులు డి రామచంద్రయ్య, శివ ఉదయ్ కుమార్, సిహెచ్ శివ, బండి చలపతి, పద్మనాభం రెడ్డి ,పి కృష్ణ ,మహేంద్ర, నాగభూషణం ,ఏపీ బాల ప్రమీల పాల్గొన్నారు.

చిన్నపిల్లలు , మహిళ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి పిలుపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : చిన్నపిల్లలు , మహిళ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి పిలుపునిచ్చారు. హైకోర్టు, జిల్లా హైకోర్టు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్నంలోని కొత్తపేటలో గర్ల్స్ హై స్కూల్ నందు మహిళలు, చిన్నపిల్లల అక్రమ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి బేబీ రాణి మాట్లాడుతూ మహిళ సంరక్షణ ,మహిళలు అక్రమ రవాణా నిర్మూలించడంపై ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దిశ యాప్‌లో 100, 112 వంటి అత్యవసర నెంబర్ల ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. ముఖ్యముగా చిన్నపిల్లలకు, మహిళలకు, వృదులకు, న్యాయ సహకారం ఉచితముగా అందిస్తామని, మీ ఊరిలో ఏ సమస్య వున్నా మాకు తెలపండి అన్నారు. అలాగే మీ చుట్టుపక్కన ప్రతి ఒక్కరు దిశా యాప్ ను ఉపయోగించి, సమస్య ఉన్న చోట తక్షణమే పోలీసులు అందుబాటులోకి వచ్చి మీ సమస్యను తీర్చుటకు ప్రయత్నిస్తారని తెలిపారు. న్యాయ సలహాలకు 15100 ఫోన్ నెంబర్ కు తెలియజయవలసిందిగా కోరారు. కార్యక్రమం అనంతరం లోబావిదారిలో ఉన్న వృద్ధాశ్రమమున సందర్శించి వారికి పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది సునీత, న్యాయవాదులు మల్లికార్జునయ్య, రాజేశ్వరరావు, రమేష్ బాబు, శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రబాబు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

26నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు రద్దు: కమిషనరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26వ తేదీ నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు రద్దు చేస్తున్నట్లు శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు బాలాజీ నాయక్ తెలిపారు. పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం పట్టణ వర్తక, వాణిజ్య సముదాయల యజమానులు, ఫ్లెక్సీతీ బ్యానర్లు ప్రింటు చేసే ప్రింటర్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను జూలై నుంచి వాడుక రద్దు చేశామన్నారు. 120 మైక్రాన్స్ కన్నా తక్కువ వున్న ప్లాస్టిక్ కవర్లను గత నెల 31వ తేదీ నుంచి రద్దు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఈ నెల 26వ తేదీ నుంచి ప్లాస్టిక్ బ్యానర్లను నిషేధిస్తున్నామని... ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చదరపు అడుగుకు రూ. 100లు అపరాధ రుసుము విధిస్తామన్నారు. ఇక ప్రతి సచివాలయంలో సిబ్బంది, వలంటీర్లు, పొదుపు సంఘాలు వారికి ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లు నిషేధంపై పట్టణంలో మైక్ అనౌన్స్మెంట్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు కూడా వారు చెప్పారు. ప్రతి సచివాలయంలో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. సదరు టాస్క్ ఫోర్స్ కమిటీ వారి సచివాలయ పరిధిలో ఉన్న షాపులు, వ్యాపార సంస్థలల్లో తనిఖీలు చేసి ప్లాస్టిక్ కవర్లు ఉంటే వారికి జరిమానా విధిస్తారన్నారు. సదరు టాస్క్ ఫోర్స్ కమిటీని శానిటరీ ఇన్స్పెక్టర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణ వర్తక, వాణిజ్య సముదాయల యజమానులు, ఫ్లెక్సీ బ్యానర్లు ప్రింటు చేసేవారు ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలన్నారు. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిషనరు ఎన్విరాన్మెంటల్ ఇంజనీ ర్ వి. సాయి సింధు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాసులు, శ్రీకాళహస్తి పట్టణ వర్తక, వాణిజ్య సముదాయల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా వారత్సవాలు

ప్రజలకు, ఆటో డ్రైవర్‌లకు వాహనదారులకు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా సదస్సు.

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్ లకు, వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసు విభాగము వారు తిరుపతి జిల్లా రోడ్ రవాణా శాఖ కలిసి సంయుక్తంగా జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు-2023 పై అవగాహన సదస్సును శనివారం సాయంత్రం స్థానిక శ్రీ రామచంద్ర పుష్కరణి వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డీఎస్పీ కాటమరాజు మాట్లాడుతూ తిరుపతి నగరంలొ ఉన్న ప్రజలకు,డ్రైవర్ లకు, వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనపై అవగాహన ఉండాలని అలాగే హెల్మెట్, సీట్ బెల్ట్ వేసుకున్నాకే ప్రయాణిచాలడం, మంచిందని ప్రతి ఒక్కరూ స్పీడ్ లిమిట్ పాటించి నిర్దేశించిన స్పీడ్ లోనే ప్రయాణిచాలే తప్ప అంతకు మించి స్పీడ్ తో ప్రయాణించినట్లైతే విలువైన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలుసుకొని రోడ్డు ప్రమాదనివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రతలు పాటించి వాహనదారులు సురక్షితంగా ఉండాలని పత్రికాముఖముగా కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కె.సీతారామిరెడ్డి తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి, సి.భాస్కర్ రెడ్డి తిరుపతి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస రావు,కుసుమ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్, తిరుపతి ట్రాఫిక్ ఎస్.ఐ లు, ట్రాఫిక్ సిబ్బంది రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వంలో ఘనంగా జన్మదిన వేడుకలు

- చురుగ్గా పాల్గొన్న విద్యార్థులు, యువజన కమిటీ.

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ విద్య, సాహిత్య, సామాజిక సేవారంగాల్లో నిత్య కృషీవలుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. తిరుపతి జీవకోనలోని విశ్వం ఉన్నత పాఠశాలలో శనివారం డా. ప్రతాప్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ కళావేదిక తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన సభకు ప్రధాన కార్యదర్శి అరవ జయపాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిస ర్వోత్తమ నాయుడు హాజరై మాట్లాడారు. జిల్లా శాఖ గౌరవ సలహాదారు, విశ్వం విద్యాసంస్థల ఛైర్మన్ విశ్వనాథ రెడ్డి, డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, కళావేదిక జిల్లా కార్యదర్శి రాళ్ళపల్లి రజని సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. రాజకీయ కార్టూనిస్ట్ గా పనిచేసారని తెలిపారు. రెండు చిత్రాలకు పాటలు, దిశ చట్టంపై చైతన్య గీతాలు అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి మహాకవి గుర్రం జాషువా పురస్కారం 2017లో అందుకున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం -2016 లో లభించిందన్నారు. పలువురు వక్తలు మాట్లాడారు.

గోకులక్రిష్ణ ఫార్మసీ కళాశాలలో రహదారి భద్రత మీద అవగాహన సదస్సు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : స్థానిక సూళ్ళూరుపేటలోని గోకులక్రిష్ణ ఫార్మసీ కళాశాలలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ వారి ఆధ్వర్యం లో విద్యార్థులకు మరియు డ్రైవర్స్ కు అవగాహనా కార్యక్రమం నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గూడూరు ఆర్.టి.ఓ ఎస్.కే. ఆజాద్ జాకిర్, సూళ్లూరుపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.అనిల్ కుమార్ మరియు సూళ్లూరుపేట ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్ మేనేజర్ ఎస్. మల్లికార్జున గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.మల్లికార్జున గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నియమాలను పాటించాలని, వేగం కన్నా జీవితం బహు విలువైనదని తెలిపారు. బి.అనిల్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. బైక్ పై వెళ్లే వారు లేదా కారు లేదా ఏదయినా ఇతర వాహనం నడుపుతున్న వ్యక్తులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనం యొక్క అన్ని పత్రాలు తప్పని సరిగా తమతో పాటే ఉంచుకోవాలని అన్నారు. గూడూరు ఆర్.టి.ఓ శ్రీ ఎస్.కే. ఆజాద్ జాకిర్ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే గాయాలు మరియు మరణాలు వ్యక్తులు, కుటుంబాలు, సంఘాలు మరియు దేశాలపై భయంకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. పాదచారుల నుండి సైకిల్ లేదా బైక్ పై వెళ్లే వ్యక్తి లేదా కారు లేదా లారీ నడుపుతున్న వ్యక్తి వరకు, ఈ సమస్య ప్రతి ఒక్కరినీ తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. అందువల్ల మన దేశంలోని ప్రతి పౌరుడు "మోటారు వాహనాల చట్టం మరియు ట్రాఫిక్ నియమాలు" తెలుసుకోవాలి. తెలుసుకోవడమే కాకుండా వాటిని పాటించాల్సిన బాధ్యత కూడా మన మీదే ఉందన్నారు. ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు మరియు డ్రైవర్స్ చేత రహదారి భద్రతా ప్రతిజ్ఞనను చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు మండలంలో పలు ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలను స్థానిక ఎంపీడీవో బాల గణేష్ శనివారం పరిశీలించారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగానే పెద్దఈటిపాకం, ఇరుగుళం సచివాలయ ప్రాంగణంలో జరుగుతున్న ఆధార్ నమోదు కేంద్రాలను ఎంపీడీవో బాలగణేష్ పరిశీలించడం జరిగింది.ముఖ్యంగా ఆధార్ నమోదు ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించి ఆధార్ నమోదు వివరాలను సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పైగా పెద్దఈటిపాకం సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు.ఈ నేపథ్యంలో పెద్దఈటెపాకం సచివాలయ ప్రాంగణంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న శిబిరంలో దాదాపు 160 మంది ఆధార్ నమోదును చేసుకున్నట్టు సంబంధిత పంచాయతీ సెక్రటరీ జలజశ్రీ పేర్కొన్నారు.డిజిటల్ అసిస్టెంట్ ప్రకాష్, రమేష్ ఆధ్వర్యంలో ఆధార్ నమోదు కొనసాగింది.ఇరుగుళం కేంద్రంలో డిజిటల్ అసిస్టెంట్ బాలాజీ,మహిళా పోలీసులు భార్గవి, శంకరమ్మ తదితరుల సమక్షంలో ఆధార్ నమోదు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇరుగులంలో 65 మందికి ఆధార్ నమోదు కొత్తగా చేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.ఆయా గ్రామా వాలంటీర్లు సహకారంతో ఆధార్ నమోదు ప్రక్రియ కొనసాగింది. పెద్దిరెడ్డి పాకం సచివాలయ ప్రాంగణంలో గత మూడు రోజులుగా కొనసాగిన ఆధార్ నమోదు శిబిరం శనివారంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ హరీష్,పెద్దఈటిపాకం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ముత్తు,మహిళా పోలీసులు మోహన్ కుమారి,లత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

విశాఖ ఉక్కు పరిశ్రమ రక్షణకై జరిగే దీక్షలను జయప్రదం చేయండి

- సిపిఐ, ఏఐటియుసి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కుపరిశ్రమ ను రక్షించుకోవడానికి ఈనెల 23, 24, 25 తేదీలలో జరిగే దీక్షలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి . మురళి ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ పిలుపునిచ్చారు . శనివారం స్థానిక బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో నిరసన దీక్షల గోడపత్రికలను సిపిఐ ఏఐటిసి నాయకులు సంయుక్తంగా విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ సాధన కోసం ఎంద రో ప్రాణాల త్యాగ ఫలితంగా సాధించుకున్న ఆంధ్రుల హక్కును మతోన్మాద బిజెపి కార్పొరేట్ శక్తుల కు అనుకూలంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వం కారు చౌకగా అమ్మేయాలని చూడడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు 660 రోజులు పైచిలుకు విశాఖ నగరంలో జరుగుతున్న నిరాహార దీక్షలు నేటికీ కొనసాగుతున్నాయి , ఈ సందర్భంగా విశాఖ నగరంలో ఈనెల 27వ తేదీన కార్మిక గర్జన లక్షలాది మంది కార్మికులతో జరుగుతుందని అందుకు సంఘీభావంగా 23 ,24 రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల వద్ద 25వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్షలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు . ఈ దీక్షలు జయప్రదం కొరకు సిపిఐ ఏఐటియుసి మరియు దాని అనుబంధ ప్రజా సం ఘాల నాయకులు కార్యకర్తలు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం పరితపిస్తున్న ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన దీక్షలు విజయవంతం కావడానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టల్ విడుదల చేసిన వారిలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే కుమార్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, సీపీఐ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ , ఎ ఐ టీ యు సి నగర కార్యదర్శి ఎన్.డి రవి, నాయుకులు మహేంద్ర , పద్మనాభ రెడ్డి , ఎస్. శివ , ఎ పి బాల , ఉదయ్ , బండి చలపతి , పి కృష్ణ , ఎం ఆర్ బాబు , జె . నాగరాజు , డి రామచంద్రయ్య , బి. నాగభూషణం , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు

- అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : త్రై అమావాస్య సందర్భంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య వ్రత భాస్కర క్షేత్ర అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు. శ్రీ సత్య వ్రత భాస్కర క్షేత్ర అన్నదాన ట్రస్ట్ నిర్వాహకులు త్రై అమావాస్య సందర్భంగా ప్రసాద వితరణ భక్తులకు అందించడం ఆనవాయితీగా వస్తున్నది. ఆ క్రమంలో శనివారం భరద్వాజ తీర్థం నందు స్వామి అమ్మవార్ల దర్శనార్థం కు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప పాల్గొని, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ యువజన సంఘం అధ్యక్షుడు గరికపాటి రమేష్ బాబు, గరికపాటి సుధాకర్, గరికపాటి చంద్ర, వాసు యాదవ్, మోహన్ రావు, రాజేశ్వరరావు, రామానుజులు, త్యాగరాజు ముని కృష్ణయ్య, హేమంతు తదితరులు పాల్గొన్నారు.

మద్రాస్ రెజిమెంట్ కు చెందిన మాజీ సైనికుల సమస్యలకు 25న పరిష్కార వేదిక

విశాలాంధ్ర - తిరుపతి : మద్రాస్ రెజిమెంట్ లో పనిచేసిన చిత్తూరు మరియు తిరుపతి జిల్లా మాజీ సైనికులకు ఒక గొప్ప అవకాశమని మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీస్ వెల్లింగ్టన్ నుండి ఇద్దరు అధికారులు 25 జనవరి 2023 న జిల్లా సైనిక సంక్షేమ అధికారి గిరిమ్స్ పేట చిత్తూరు వారి కార్యాలయం ఆవరణములో క్యాంప్ నిర్వహించనున్నారని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్ విజయ శంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్యాంపు నందు మద్రాస్ రెజిమెంట్ లో పనిచేసిన మాజీ సైనికులకు సంబంధించిన సమస్యలు అనగా పింఛను, కుటుంబ సభ్యుల పేర్ల నమోదులో తప్పులు, చిరునామా మార్పు మరియు ఇతర సమస్యలను పరిష్కారము చేయబడునని, కావున మద్రాస్ రెజిమెంట్ కు సంబంధించిన మాజీ సైనికులు సంబంధిత ధ్రువపత్రములతో వచ్చి వారి యొక్క సమస్యలను పరిష్కరించు కోవలసినదిగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి కోరారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ ను కలసిన మైనారిటీ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మను వైసీపీ మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం దేవసేనమ్మను సాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు ముస్లిం మైనారిటీలకు పెద్ద పీట వేస్తున్నారని ముస్లిం మైనారిటీలు అందరూ జగన్ మోహన్ రెడ్డి వెంట నడవాలన్నారు. వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్,వైసీపీ యువ నాయకులు ఈద్గా యూత్ అధ్యక్షుడు షబ్బీర్, తిరుపతి జిల్లా కార్యదర్శి కాలేష లు మాట్లాడుతూ సేవా గుణం అంకితభావం కలిగిన గొప్ప నాయకులు పొనక దంపతులన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పొణకా దేవసేనమ్మను కలిసిన వారిలో వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ మగ్దూమ్, తిరుపతి జిల్లా కార్యదర్శి షేక్ కాలేషా, యువ నాయకులు ఈద్గా యూత్ అధ్యక్షులు షబ్బీర్, మైనారిటీ యువత బాబు, పట్టణ మైనారిటీ కార్యదర్శి జమీర్, అర్షద్, ఈద్గా యూత్ యస్దాని, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తెప్పోత్సవం

విశాలాంధ్ర -ఓజిలి: మండలంలోని బట్ల కనుపూరు గ్రామంలో వెలసి యున్న శ్రీ జ్ఞాన వసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయము నందు శనివారం తై అమావాస్య సందర్భముగా వైభవంగా తెప్పోత్సవం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారి గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, హారతులు, పూజలు చేసి నైవద్యాలు సమర్పించడం జరిగింది. తై అమావాస్య సందర్భంగా స్వామివారి వి గ్రహాలను ఆలయం ఎదురుగా ఉన్న కోనేరులో తెప్పపై ఊరేగించారు ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ గున్నం రెడ్డి జయరాం రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, గున్నం సేవా ట్రస్ట్ చైర్మన్ గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, గుడ్ల వెంకటరెడ్డి, సర్పంచ్ ఉమామహేశ్వరి , ఆలయ కార్య నిర్వహణ అధికారి శాంతారావు రతదితరుల ఆధ్వర్యంలో ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పెద్దలు, గ్రామ భక్తులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.వి సంగీత నృత్య కళాశాలలో ఘనంగా శ్రీ పురందరదాసుల ఆరాధనా మహోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత పితామహులు శ్రీ పురందరదాసుల ఆరాధనా మహోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ పురందరదాసుల వారి విగ్రహాలకు పూజలు నిర్వహించారు అనంతరం స్థానిక కళాకారులు, అధ్యాపకులు, విద్యార్థులు బృందగానం నిర్వహించారు. ఇందులో "గజవదన బేడువే , వెంకటాచల నిలయం..., తాంబూరి మీటిదవ. తదితర శ్రీ పురందరదాస కీర్తనలను చక్కగా ఆలపించారు. అనంతరం ఎస్వీ నాదస్వరం పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు నాదస్వరం, డోలు వాద్య సంగీతం నిర్వహించారు.అలిపిరి వద్ద పుష్పాంజలి :ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 6 గంటలకు అలిపిరి వద్దగల శ్రీ పురందరదాసుల విగ్రహానికి దాసు సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి శ్రీ ఆనంద తీర్థ చార్యులు పుష్పమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, అన్ని విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.